


# మనం

చిత్తూరు | తిరుపతి

సోమవారం 27 - ఏప్రిల్ - 2026

4 పేజీలు





# జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందని సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు అవాస్తవం

**జిల్లాలో పెట్రోల్, డీజిల్ నిల్వలు సరిపడా ఉన్నాయి:**

**జిల్లా జాయింట్ కలెక్టర్ గోవింద రావు**

**తిరుపతి, ఏప్రిల్ 26, మనం న్యూస్:** జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందని సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు అవాస్తవమని, పెట్రోల్, డీజిల్ నిల్వలు ప్రజలకు సరిపడా ఉన్నాయనీ జిల్లా జాయింట్ కలెక్టర్ గోవింద రావు పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లాలో డీజల్, పెట్రోల్ లభ్యత పై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ...తిరుపతి జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందని సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు అసత్యమని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 185 పెట్రోల్ బంకులు ఉండగా, వాటిలో బిపిసిఎల్ 48, హెచ్పిసిఎల్ 50, ఐఓసిఎల్ 68, నయారా 14, రిలయన్స్ 5 ఉన్నాయి. ఈరోజు ఉదయం అందిన నివేదిక ప్రకారం జిల్లాలో పెట్రోల్ (మోటార్ స్పిరిట్) 1294 కిలోలీటర్లు, డీజిల్ (హెచ్ఎస్డి) 2102 కిలోలీటర్లు సరిపడా నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో కనిపిస్తున్న సమస్యలు నిజమైన కొరత వల్ల కాకుండా, సోషల్ మీడియాలో వచ్చిన అపోహల కారణంగా ప్రజలు అవసరానికి మించి ఇంధనం కొనుగోలు చేయడం వల్ల తాత్కాలిక ఒత్తిడి ఏర్పడినట్లు వెల్లడించారు. రేపు ఉదయం 11 గంటలలోపు పూర్తిగా సరఫరా పునరుద్ధరించబడుతుందని తెలిపారు. ప్రభుత్వం తరపున ఇప్పటికే పలు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రతి పెట్రోల్ బంక్ వద్ద రెవెన్యూ శాఖ నుంచి విఆర్ఓలు, పోలీస్ శాఖ నుంచి సిబ్బందిని నియమించడం



జరిగిందనీ, జిల్లా కలెక్టర్, ఎస్పీ మరియు ఇతర అధికారులు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారన్నారు. ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించే ప్రయత్నం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ రోజు తాను స్వయంగా ఫీల్డ్‌లో పర్యటించి పరిస్థితిని సమీక్షించినట్లు తెలిపారు. కొన్ని చోట్ల ట్యాంకర్ సరఫరా సమయంలో తాత్కాలికంగా మూసివేసిన బంకులను వెంటనే తెరిపించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు పానిక్‌కు గురి కాకుండా, బాటిల్స్ లేదా టిన్నులతో ఇంధనం నిల్వ చేసుకునే ప్రయత్నం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. సాధారణ అవసరాలకు అనుగుణంగా మాత్రమే ఇంధనం తీసుకోవాలని సూచించారు. అపోహలు, తప్పుడు వార్తలను నమ్మవద్దని తెలిపారు. జిల్లాలో ఎటువంటి ఇంధన కొరత లేదని, అన్ని ప్రధాన పెట్రోల్ బంకులు సాధారణంగా పనిచేస్తున్నాయని స్పష్టం చేశారు. సరఫరా పూర్తిగా నియంత్రణలో ఉందని




పేర్కొన్నారు. మీడియా ప్రతినిధులు నిజమైన సమాచారాన్ని ప్రజలకు చేరవేసి అపోహలను నివారించడంలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ వేదనారాయణస్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్లు, బుక్‌లెట్ ఆవిష్కరణ

**- మే 1 నుండి 9 వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు**

**- భక్తులకు సౌకర్యంగా విస్తృత ఏర్పాట్లు**

**- ఆకట్టుకునేలా విద్యుత్, పుష్పాలంకరణలు :**

**-టీటీడీ ఈవో ఎం. రవిచంద్ర**

**తిరుపతి(టిటిడి), ఏప్రిల్ 26,మనం న్యూస్:** నాగలాపురంలోని శ్రీ వేదనారాయణస్వామివారి ఆలయంలో మే 1 నుండి 9వ తేదీ వరకు నిర్వహించనున్న వార్షిక బ్రహ్మోత్సవాల పోస్టర్లు, బుక్‌లెట్‌ను టీటీడీ ఈవో ఎం. రవిచంద్ర ఆదివారం తిరుపతిలోని ఈవో బంగ్లాలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాలకు టీటీడీలోని అన్ని విభాగాలు సమన్వయంగా ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. వేసవి తీవ్రత దృష్ట్యా భక్తుల సౌకర్యార్థం ఆలయ పరిసరాల్లో చలువ పందిళ్లు, మాడవీధుల్లో కూల్ పెయింట్, తాగునీటి సదుపాయాలు, ఎప్పటికప్పుడు నీటి పిచికారీ ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. భక్తులను ఆకట్టుకునేలా విద్యుత్ దీపాలంకరణలు, పుష్పాలంకరణలు, క్యూలైన్లు, ఫ్లెక్సీలు, ఆర్చీలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతిరోజు వాహన సేవల సందర్భంగా భజనలు, కోలాటాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అదనంగా మొబైల్ మరుగుదొడ్లు, పారిశుద్ధ్య కార్మికులు, ప్రథమ చికిత్స కేంద్రాలు, అంబులెన్సులు, అగ్నిమాపక సిబ్బంది, వాహన



పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేపట్టాలని సూచించారు. భక్తులు పెద్ద సంఖ్యలో బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామివారి కటాక్షానికి పాత్రులు కావాలని ఈవో కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**బ్రహ్మోత్సవాలలో వాహన సేవల వివరాలు :**

మే 1 ధ్వజారోహణం, పెద్దశేష వాహనం
మే 2 చిన్నశేష వాహనం, హంస వాహనం
మే 3 సింహ వాహనం, ముత్యపు పందిరి వాహనం
మే 4 కల్పవృక్ష వాహనం, సర్వభూపాల వాహనం
మే 5 మోహినీ అవతారం, గరుడ వాహనం
మే 6 హనుమంత వాహనం, గజ వాహనం



మే 7 సూర్యప్రభ వాహనం, చంద్రప్రభ వాహనం
మే 8 రథోత్సవం, ఆర్జిత కల్యాణోత్సవం, అశ్వవాహనం
మే 9 చక్రస్నానం, ధ్వజావరోహణం

ప్రతిరోజు వాహన సేవలు ఉదయం 8 నుండి 9.30 గంటల వరకు, రాత్రి 7.30 నుండి 9 గంటల వరకు నిర్వహిస్తారు.

**ఆర్జిత కల్యాణోత్సవం**

మే 8వ తేదీ సాయంత్రం 4.30 నుండి 6.30 గంటల వరకు స్వామివారి ఆర్జిత కల్యాణోత్సవం వైభవంగా జరుగనుంది. రూ.750/- చెల్లించి ఇద్దరు గృహస్తులు పాల్గొనవచ్చు. పాల్గొనే వారికి ఒక ఉత్తరీయం, ఒక రవికె, ఒక లడ్డూ, ఒక వడ బహుమానంగా అందజేస్తారు.

# సేఫ్ తిరుపతి ప్రధాన లక్ష్యం




**ఇది మా లక్ష్యం, మన లక్ష్యం మనందరి లక్ష్యం.**

**సామాన్యమైన ప్రజలకు, భక్తులకు రక్షణ కల్పించడం తో పాటు**

**...అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు.**

**డ్రోన్ కెమెరాలలో పర్యవేక్షణ.**

**38 అనుమానితులతో పాటు 224 మోటార్ సైకిల్ 22 ఆటోలు స్వాధీనం:ఎస్పీ ఎల్ .సుబ్బరాయుడు**

**తిరుపతి ఏప్రిల్26 మనం న్యూస్:** ప్రజలకు భద్రత కల్పించడమే ధ్యేయంగా తిరుపతి జిల్లా పోలీసులు దృఢమైన చర్యలతో ముందుకు కొనసాగారు..తెల్లవారుజామున ప్రశాంతంగా ఉన్న ప్రాంతాల్లో ఒక్కసారిగా పోలీసుల విస్తృత తనిఖీలు ప్రారంభమయ్యాయి. ఇది సాధారణ తనిఖీ కాకుండా, నేరాలను అరికట్టే లక్ష్యంతో చేపట్టిన సమగ్ర కార్డన్ అండ్ సెర్చ్ వజ్రప్రహార్ ఆపరేషన్ లో భాగంగా నిర్వహించారు.-తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతలను కట్టుదిట్టం చేయుటకు పోలీసులు ఏకకాలంలో విస్తృతంగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. తిరుపతి, తిరుచానూరు, దామినేడు, రేణిగుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని తారకరామ నగర్ తదితర ప్రాంతాలలో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని దామినేడు ప్రాంతంలో ఉదయం 4 గంటల



నుండి సుమారు 3000 గృహాలలో నివసిస్తున్న 8000 మంది వివరాలను సేకరించారు. సరైన పత్రాలు లేని 55 వాహనాలను స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నారు. అదేవిధంగా 20 మంది అనుమానితులను అదుపులోకి తీసుకుని వారి గత నేర చరిత్రను పరిశీలిస్తున్నారు. అలాగే రేణిగుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని తారకరామ నగర్ ప్రాంతంలో సుమారు 10,000 గృహాలలో 20,000 మంది నివసిస్తున్నట్లు గుర్తించారు. ఇక్కడ 169 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని వాటి రికార్డులను పరిశీలిస్తున్నారు. 18 మంది అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారణ కొనసాగిస్తున్నారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా అనుమానాస్పద వ్యక్తులు, అనాథ వాహనాలపై సమగ్ర తనిఖీలు నిర్వహించడంతో పాటు అద్దె ఇళ్లలో నివసిస్తున్న వారి వివరాలు సేకరించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేసి, అనుమానితులపై విచారణ చేపడుతున్నారు. ప్రజలతో మమేకమైన పోలీసులు ఇది కేవలం తనిఖీలకే పరిమితం కాకుండా, ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకునే ప్రయత్నంగా కొనసాగింది. కాలనీల్లో నివసిస్తున్న ప్రజలతో పోలీసులు మాట్లాడి, కొత్త వ్యక్తులు వచ్చినపుడు వెంటనే సమాచారం అందించాలని అవగాహన కల్పించారు. చట్టం అందరికీ సమానమనే సందేశాన్ని బలంగా చాటారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీఎల్. సుబ్బరాయుడు, మాట్లాడుతూ, తిరుపతి పరిధిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చి జీవనం సాగిస్తున్న వారి మధ్య దాగి నేరాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించడం ఈ ఆపరేషన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. క్రైమ్‌కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రతి పోలీస్ అధికారి తమ పరిధిలో అవసరమైన చోట వెంటనే ఆపరేషన్లు నిర్వహించాలని, అనుమానాస్పద ప్రాంతాలను పూర్తిగా నియంత్రణలోకి తీసుకోవాలని సూచించారు. నేరస్థులు ఎక్కడా తప్పించుకోలేని విధంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటూనే, తప్పు చేయని ప్రజలకు భద్రతా భావం కల్పించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజలకు మరింత చేరువగా ఉండి, వారి సహకారంతో కీలక సమాచారాన్ని సేకరించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. నైట్ ఆపరేషన్లు మంచి ఫలితాలు ఇస్తున్నాయని, వాటిని మరింత సమర్థవంతంగా కొనసాగించాలని సూచించారు. "గాంజా నిర్మూలన, రౌడీయిజం అరికట్టడం, ఇతర నేరాల నియంత్రణ లక్ష్యంగా ఈ తరహా ఆపరేషన్లు నిరంతరం కొనసాగిస్తాము. తిరుపతిని సురక్షిత నగరంగా మార్చడం మా ప్రధాన లక్ష్యం. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు గమనించిన వెంటనే డయల్ 112 లేదా ఈగల్ టీమ్‌కు సమాచారం అందించాలి. అందించిన సమాచారాన్ని గోప్యంగా ఉంచి తగిన చర్యలు తీసుకుంటాము" అని తెలిపారు. ఈ ఆపరేషన్‌లో పోలీస్ శాఖతో పాటు ట్రాన్స్‌పోర్ట్, ఎక్సైజ్, ఈగల్, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు. డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ సహాయంతో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ప్రజలు చట్టాలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. విధుల్లో ఉత్తమంగా పనిచేస్తున్న పోలీస్ అధికారులను అభినందిస్తూ, ఇదే ఉత్సాహంతో ముందుకు సాగాలని సూచించారు.

# తిరుపతి చేరుకున్న ఓయాసిస్ జనని యాత్ర




**తిరుపతి,ఏప్రిల్ 26,మనం న్యూస్:** సంతానోత్పత్తిపై అవగాహన పెంచేందుకు ఓయాసిస్ ఫెర్టిలిటీ నిర్వహిస్తున్న 'ఓయాసిస్ జనని యాత్ర' తిరుపతికి చేరుకుంది. దేశవ్యాప్తంగా కొనసాగుతున్న ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ఉచిత సంతానోత్పత్తి సంప్రదింపులు,ఎ ఎమ్ హెచ్, హిమోగ్లోబిన్ పరీక్షలు మరియు వీర్య విశ్లేషణ సేవలు అందిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ చైర్మన్ డా. శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో తగ్గుతున్న సంతానోత్పత్తి రేటు నేపథ్యంలో ఇటువంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు. ఓయాసిస్ ఫెర్టిలిటీ మెడికల్ డైరెక్టర్ & కో-ఫౌండర్ డా. దుర్గా జి. రావు మాట్లాడుతూ, ఆధునిక సంతానోత్పత్తి వైద్య సేవలను ప్రజలకు చేరువ చేయడమే ఈ యాత్ర లక్ష్యమని తెలిపారు. సీఈఓ పుష్కరాజ్ షెనాయ్ మాట్లాడుతూ, సకాలంలో సరైన మార్గదర్శకత్వం ద్వారా దంపతులు మెరుగైన నిర్ణయాలు తీసుకోగలరని పేర్కొన్నారు. ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డా. పల్లవి తపాల మాట్లాడుతూ, ఈ యాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని, అవగాహన పెంపు ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

# టీటీడీకి రూ.1.20 కోట్లు విరాళం



**తిరుమల, ఏప్రిల్ 26,మనం న్యూస్:** హైదరాబాద్ కు చెందిన మాక్స్ ఇన్ ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు చెందిన బి.వి.వి.ఎస్.ఎన్. రాజు ఆదివారం టీటీడీకి రూ.1.20 కోట్లు విరాళంగా అందించారు. ఇందులో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో ఒక రోజు అన్న ప్రసాద వితరణకు రూ.44 లక్షలు, శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.76 లక్షలు విరాళం ఇచ్చారు. ఈ మేరకు దాత శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీలను అందజేశారు.

# తిరుమలలో పెట్రోల్, డీజిల్ కొరత..


**తీవ్ర ఇబ్బందులు పడుతున్న భక్తులు**




**తిరుమల, ఏప్రిల్ 26, మనం న్యూస్:** ఏపీలో పెట్రోల్, డీజిల్ కొరత తీవ్రమైంది. పెట్రోల్ బంకుల దగ్గర కిలోమీటర్ల క్యూలైన్ కనిపిస్తోంది. పలు చోట్ల నో స్టాక్ బోర్డులు దర్శనం ఇస్తున్నాయి. తిరుమలలో పెట్రోల్ కొరత ఏర్పడింది. తిరుమలలో ఉన్న రెండు పెట్రోల్ బంకులు మూతపడ్డాయి. తిరుమలకు పెట్రోల్ సరఫరా కాకపోవడంతో రెండు పెట్రోల్ బంకుల్లోనూ నో స్టాక్ బోర్డులు దర్శనం ఇస్తున్నాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒకటి హెచ్ పీ, మరొకటి ఐఓసీఎల్ ఈ రెండు బంకుల్లోనూ ఆదివారం పెట్రోల్, డీజిల్ లేకపోవడంతో మూసివేసిన పరిస్థితి. తిరుమలకు నిత్యం 8వేల నుండి 9వేల ఫోర్ వీలర్స్ కార్లు, జీపులు వస్తుంటాయి. వీటికి తిరుమలలోని పెట్రోల్ బంకుల ద్వారా ఇంధనం సప్లయ్ అవుతుంది. అయితే, ఈ బంకుల్లో ఫ్యూయల్ లేకపోవడంతో భక్తులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం నుంచి ఈ సమస్య ఉండదని, యధావిధిగా పెట్రోల్ డీజిల్ అందుబాటులో ఉంటుందని జిల్లా అధికారులు ,బంకుల నిర్వాహకులు వెల్లడించారు. శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చే భక్తులు ముందస్తుగా తమ వాహనాలకు పెట్రోలు ,డీజిల్ తమ వాహనానికి నింపుకొని రాగలరని లేనిచో ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తిరుమలకు రాగలరని టిటిడి అధికారులు హెచ్చరించారు.

# అశ్వవాహనంపై వరునిగా అలరించిన శ్రీనివాసుడు

**వైభవోపేతంగా రెండో రోజు పద్మావతి పరిణయోత్సవం**



**తిరుమల, ఏప్రిల్ 26, మనం న్యూస్:** తిరుమల నారాయణగిరి ఉద్యానవనాల్లో జరుగుతున్న శ్రీ పద్మావతి పరిణయోత్సవాలు రెండో రోజు వైభవంగా జరిగాయి. శ్రీ పద్మావతీ శ్రీనివాసుల పరిణయోత్సవ మహోత్సవంలో రెండో రోజైన వైశాఖశుద్ధ దశమి తిథి అలనాటి వివాహ సుముహూర్త దినమని పురాణ ప్రశస్తి. కనుక ఈ మూడు రోజుల పద్మావతీ పరిణయోత్సవాల్లో రెండో రోజుకు ప్రత్యేకత ఉంది. ఆదివారం సాయంత్రం శ్రీ మలయప్ప స్వామివారు అశ్వవాహనాన్ని అధిరోహించి సకల సార్వభౌమాధికార లాంఛనాలతో బయలుదేరి, వెంట వేరు వేరు బంగారు తిరుచ్చీలపై శ్రీదేవి మరియు భూదేవి అనుసరించగా నారాయణగిరి ఉద్యానవనానికి చేరుకున్నారు. మొదటిరోజు మాదిరే శ్రీ స్వామివారికి అమ్మవార్లకు ఎదుర్కోలు, పూలబంతులాట, నూతన వస్త్రధారణ తదితర కార్యక్రమాలు పూర్తయిన తరువాత కొలువు జరిగింది. ఈ కొలువులో చతుర్వేద పారాయణం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వేంకటేశ్వరులు భాగవతార్ హరికథ గానం భక్తులను అలరించింది. ఆ తరువాత శ్రీవారు దేవేరులతో పల్లకినెక్కి తిరువీధులగుండా ఊరేగుతూ ఆలయలోకి ప్రవేశం చేశారు. ఈ ఉత్సవం కారణంగా శ్రీవారి ఆలయంలో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వినోద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిసిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి



**చంద్రగిరి ఏప్రిల్ 26 మనం న్యూస్:** చంద్రగిరి నియోజక వర్గం చంద్రగిరి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు వినోద్ కుమార్ కు ఆదివారం జన్మదినం కావడంతో తుమ్మల గుంటలోని చెవిరెడ్డి నివాసంకు వచ్చి తమ నాయకుడు మోహిత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. వినోద్ జన్మదినంను పురస్కరించుకుని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి శాలువా కప్పి సత్కరించగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాకాల మండలంకు చెందిన పార్టీ నేత హరిప్రసాద్ రెడ్డి, వైయస్ఆర్ సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఓబుల్ రెడ్డి, చంద్రగిరి నియోజక వర్గం విద్యార్థి విభాగం అధ్యక్షులు చెంగల్ రెడ్డి, రామచంద్రపురం మండలం అధ్యక్షుడు యశ్వంత్ రెడ్డి, తిరుపతి రూరల్ మండలం విద్యార్థి విభాగం అధ్యక్షులు గూడూరు రఫీ, చంద్రగిరి నియోజక వర్గం సోషల్ మీడియా కన్వీనర్ సెంథిల్ కుమార్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# టమోటా మార్కెట్లలో అక్రమాలకు తావు లేదు

**జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశాలతో కట్టుదిట్టమైన పర్యవేక్షణ**



**మదనపల్లి, ఏప్రిల్ 26,మనం న్యూస్ :** జిల్లాలోని టమోటా మార్కెట్ యార్డుల్లో ఎలాంటి అక్రమాలకు కూడా తావు ఇవ్వకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా మార్కెటింగ్ అధికారి టి.త్యాగరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం, జిల్లాలోని అన్ని మార్కెట్ కమిటీల సెక్రటరీలతో జాయింట్ కలెక్టర్ మరియు మదనపల్లి సబ్ కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డులలో పారదర్శకత, క్రమబద్ధతను మరింత బలోపేతం చేయాలని సూచించినట్లు తెలిపారు. ముఖ్యంగా, జిల్లాలోని అన్ని మార్కెట్లలో 15 కిలోల క్రేట్లను 100 శాతం అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా మదనపల్లి మరియు ములకలచెరువు మార్కెట్ యార్డుల్లో హమాలీలు, లారీ సంఘాలు రైతుల నుంచి ఎలాంటి డబ్బు వసూలు చేయరాదని, అలా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారని తెలిపారు. అలాగే మార్కెట్ యార్డులలో సీసీ కెమెరాలు, డిజిటల్ బోర్డులు తప్పనిసరిగా పనిచేసేలా ఏర్పాటు చేయాలని, రైతులకు అవసరమైన సమాచారం స్పష్టంగా అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారన్నారు. రైతుల సౌకర్యార్థం తాగునీరు, ఫిర్యాదు పెట్టెలు అందుబాటులో ఉంచాలని, రైతులు తమ సమస్యలను నేరుగా తెలియజేయగల విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులు తమ ఫిర్యాదుల కోసం సంబంధిత మార్కెట్ కమిటీ కార్యదర్శులు మరియు జిల్లా మార్కెటింగ్ అధికారిని ఈ క్రింది ఫోన్ నంబర్ల ద్వారా సంప్రదించవచ్చని పేర్కొన్నారు: మదనపల్లి 91823 61494,గుర్రంకొండ 91823 61495, ములకలచెరువు 91823 61501,కలికిరి 94410 73781,, అంగళ్లు 91823 61518,పుంగనూరు 91823 61169,సోమల 91823 61507,జిల్లా మార్కెటింగ్ అధికారి 91823 61536, అన్ని మార్కెట్లలో ఒకే విధానం కొనసాగించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.అదేవిధంగా మదనపల్లి, అంగళు మరియు కలకడ మార్కెట్ యార్డుల కోసం భూముల కేటాయింపుకు సంబంధించి పూర్తి వివరాలను త్వరితగతిన సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని మార్కెట్ వ్యవస్థను పారదర్శకంగా, రైతు అనుకూలంగా తీర్చిదిద్దే దిశగా ఈ చర్యలు చేపడుతున్నట్లు జిల్లా మార్కెటింగ్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మదనపల్లిలో ఉదయం వేళ నుంచే పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

**మదనపల్లిలో ఉదయం వేళ నుంచే పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి**
**పట్టణాన్ని పరిశుభ్రంగా మార్చడమే లక్ష్యం**
**అనధికారిక గైర్హాజరుపై చర్యలు జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ**

**మదనపల్లి, ఏప్రిల్ 26మనం న్యూస్. :** పట్టణ పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, ఆదివారం ఉదయం 5.00 గంటల నుంచే మదనపల్లి పట్టణ ప్రత్యేక అధికారి మరియు జాయింట్ కలెక్టర్ శ్రీ శివ్ నారాయణ శర్మ పట్టణంలోని కీలక ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన కోమటివాని చెరువు, బహుదా నది, బుగ్గ కాల్వ, ముగ్గురాళ్ల వంక, ఆర్టీసీ బస్టాండ్, మున్సిపల్ కార్యాలయం పరిసరాలు, ఇందిరా నగర్, రామారావు కాలనీ ప్రాంతాలను సందర్శించి పారిశుద్ధ్య పనుల ప్రగతిని సమగ్రంగా పరిశీలించారు. పారిశుద్ధ కార్మికులు నిర్వహిస్తున్న పనులను ప్రత్యక్షంగా గమనిస్తూ, ఎంతమంది వర్కర్లు విధుల్లో ఉన్నారు, వారు ఏ విధంగా చెత్తను సేకరిస్తున్నారు, రహదారులు శుభ్రం చేస్తున్నారా లేదా, కాలువల్లో పేరుకుపోయిన మురుగు చెత్తను పూర్తిగా తొలగిస్తున్నారా లేదా వంటి అంశాలను వివరంగా ఆరా తీశారు. ముఖ్యంగా కాలువల నుంచి తీసిన మట్టిని, చెత్తను రహదారుల పక్కన వదిలేయకుండా వెంటనే తొలగించాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ కార్మికులతో మాట్లాడిన జాయింట్ కలెక్టర్, వారి సమస్యలు, అవసరాలను తెలుసుకుని, పనుల నిర్వహణలో మరింత సమర్థత పెంచాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులందరూ ప్రతిరోజు నిర్దేశిత సమయానికి విధుల్లో తప్పనిసరిగా పాల్గొనాలని, విధులకు అనధికారికంగా గైర్హాజరయ్యే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా, ఆర్టీసీ బస్టాండ్ లోపల మరియు వెలుపల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆర్టీసీ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అపరిశుభ్ర వాతావరణం నెలకొంటే సంబంధిత బాధ్యులపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని కూడా జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి రోజు క్రమబద్ధంగా పారిశుద్ధ పనులు నిర్వహిస్తూ పట్టణంలోని ప్రతి వీధి పరిశుభ్రంగా ఉండేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. పట్టణాన్ని స్వచ్ఛంగా, సుందరంగా తీర్చిదిద్దడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, ప్రజలు కూడా చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా మున్సిపాలిటీకి సహకరించాలన్నారు. ఇంటింటి పడిపొడి చెత్తలను విడివిడిగా చెత్త



సేకరణ కార్మికులకు అందజేయాలని కోరారు. పారిశుద్ధ పనుల్లో నాణ్యత, వేగం రెండూ కీలకమని, మదనపల్లిని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దే దిశగా సమిష్టిగా కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు.

## స్వీయ గణన కార్యక్రమాన్ని ప్రతి పౌరుడు

# బాధ్యతగా భావించి రిజిష్టర్ చేసుకోవాలి

**తిరుపతి మెడికల్ కళాశాల సర్కిల్ నుండి ఎస్వీయూ వరకు స్వీయ గణన 5కే రన్**







**తిరుపతి, ఏప్రిల్ 26:** స్వీయ గణన కార్యక్రమాన్ని ప్రతి పౌరుడు బాధ్యతగా భావించి రిజిస్టర్ చేసుకోవాలని డి ఆర్ ఓ జి.నరసింహులు పేర్కొన్నారు ఆదివారం ఉదయం స్వీయ గణన పై తిరుపతి మెడికల్ కళాశాల వివేకానంద సర్కిల్ నుండి ఎస్ వి యూనివర్సిటీ వరకు నిర్వహించిన 5కే రన్ కార్యక్రమాన్ని డి ఆర్ ఓ టిటిడి బోర్డు మెంబర్ పనబాక లక్ష్మీతో కలసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్, ఆదేశాలతో స్వీయ గణన ప్రాముఖ్యత పై ప్రజలందరికీ అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో 5కే రన్ నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో 5ఖ రన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భారత జనగణన 2027లో భాగంగా రెండు దశల్లో జనగణన ప్రక్రియ జరుగుతుందన్నారు. మే 1వ నుంచి 30వ తారీఖు వరకు ఎన్యుమరేటర్ ద్వారా ఇంటింటికి వెళ్లి ఇళ్ల గణన చేపట్టడం జరుగుతుందని, 2027 ఫిబ్రవరిలో జనాభా గణన జరుగుతుందన్నారు. ఇళ్ల గణనలో భాగంగా, దేశంలో మొట్టమొదటిసారిగా 'స్వీయ గణన' (రావశ్రీట-జుఅబఎవతీఫ్అశీఅ) అవకాశం ఇవ్వడం జరిగిందన్నారు. స్వీయ గణన డిజిటల్ విధానం లో మొబైల్ ద్వారా ఇంటి వివరాలను నమోదు చేసుకోవాలని, నమోదు అనంతరం రిజిస్ట్రేషన్ నంబర్ ఇవ్వబడుతుందన్నారు. ఎన్యుమరేటర్ ఇంటికి వచ్చినప్పుడు ఆ రిజిస్ట్రేషన్ నంబర్ చెబితే, వారు ఆ వివరాలను సరిచూసి అప్రూవ్ చేస్తారన్నారు. వివరాలను ఎడిట్ చేయాలన్నా ఎన్యుమరేటర్ ల ద్వారా సరిచూసుకుని అప్ డేట్ చేసుకోవచ్చున్నారు. టి టి డి బోర్డు మెంబర్ మాట్లాడుతూ స్వీయ గణన పై అవగాహన కల్పించే విధంగా 5ఖ రన్ నిర్వహించడం జరిగిందన్నారు. స్వీయ గణన ప్రాముఖ్యత ను ప్రతి ఒక్కరూ గుర్తించి డిజిటల్ విధానం లో రిజిస్టర్ చేసుకోవాలన్నారు. 5కే రన్ లో మొదటి బహుమతి గెలుచుకున్న డి.సికిందర్ కు రూ.5వేలు, రెండవ బహుమతి గెలుచుకున్న భగవత్ కు రూ.3 వేలు, మూడవ బహుమతి గెలుచుకున్న డి.సింధూర్ కు రూ.2 వేలు నగదు బహుమతిని ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందించారు. ఈ కార్యాలయంలో నాయి బ్రాహ్మణ కమిటీ చైర్మన్ సదాశివ, తిరుపతి అర్బన్ తాసిల్దార్ సురేష్, స్పోర్ట్స్ డిపార్ట్మెంట్, జిల్లా అధికారులు, రెవెన్యూస్త్ర సిబ్బంది , విద్యార్థిని విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

**తిరుపతి, ఏప్రిల్ 26:** స్వీయ గణన కార్యక్రమాన్ని ప్రతి పౌరుడు బాధ్యతగా భావించి రిజిస్టర్ చేసుకోవాలని డి ఆర్ ఓ జి.నరసింహులు పేర్కొన్నారు ఆదివారం ఉదయం స్వీయ గణన పై తిరుపతి మెడికల్ కళాశాల వివేకానంద సర్కిల్ నుండి ఎస్ వి యూనివర్సిటీ వరకు నిర్వహించిన 5కే రన్ కార్యక్రమాన్ని డి ఆర్ ఓ టిటిడి బోర్డు మెంబర్ పనబాక లక్ష్మీతో కలసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్, ఆదేశాలతో స్వీయ గణన ప్రాముఖ్యత పై ప్రజలందరికీ అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో 5కే రన్ నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో 5ఖ రన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భారత జనగణన 2027లో భాగంగా రెండు దశల్లో జనగణన ప్రక్రియ జరుగుతుందన్నారు. మే 1వ నుంచి 30వ తారీఖు వరకు ఎన్యుమరేటర్ ద్వారా ఇంటింటికి వెళ్లి ఇళ్ల గణన చేపట్టడం జరుగుతుందని, 2027 ఫిబ్రవరిలో జనాభా గణన జరుగుతుందన్నారు. ఇళ్ల గణనలో భాగంగా, దేశంలో మొట్టమొదటిసారిగా 'స్వీయ గణన' (రావశ్రీట-జుఅబఎవతీఫ్అశీఅ) అవకాశం ఇవ్వడం జరిగిందన్నారు. స్వీయ గణన డిజిటల్ విధానం లో మొబైల్ ద్వారా ఇంటి వివరాలను నమోదు చేసుకోవాలని, నమోదు అనంతరం రిజిస్ట్రేషన్ నంబర్ ఇవ్వబడుతుందన్నారు. ఎన్యుమరేటర్ ఇంటికి వచ్చినప్పుడు ఆ రిజిస్ట్రేషన్ నంబర్ చెబితే, వారు ఆ వివరాలను సరిచూసి అప్రూవ్ చేస్తారన్నారు. వివరాలను ఎడిట్ చేయాలన్నా ఎన్యుమరేటర్ ల ద్వారా సరిచూసుకుని అప్ డేట్ చేసుకోవచ్చున్నారు. టి టి డి బోర్డు మెంబర్ మాట్లాడుతూ స్వీయ గణన పై అవగాహన కల్పించే విధంగా 5ఖ రన్ నిర్వహించడం జరిగిందన్నారు. స్వీయ గణన ప్రాముఖ్యత ను ప్రతి ఒక్కరూ గుర్తించి డిజిటల్ విధానం లో రిజిస్టర్ చేసుకోవాలన్నారు. 5కే రన్ లో మొదటి బహుమతి గెలుచుకున్న డి.సికిందర్ కు రూ.5వేలు, రెండవ బహుమతి గెలుచుకున్న భగవత్ కు రూ.3 వేలు, మూడవ బహుమతి గెలుచుకున్న డి.సింధూర్ కు రూ.2 వేలు నగదు బహుమతిని ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందించారు. ఈ కార్యాలయంలో నాయి బ్రాహ్మణ కమిటీ చైర్మన్ సదాశివ, తిరుపతి అర్బన్ తాసిల్దార్ సురేష్, స్పోర్ట్స్ డిపార్ట్మెంట్, జిల్లా అధికారులు, రెవెన్యూస్త్ర సిబ్బంది , విద్యార్థిని విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి కక్షపి కళాక్షేత్రంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

**పాల్గొన్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు , ఎమ్మెల్యే పులివర్తి నాని**



**తిరుపతి**: దళిత సంక్షేమ సేవా సంఘం 10వ వార్షికోత్సవాల సందర్భంగా తిరుపతిలోని కక్షపి కళాక్షేత్రంలో ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు రాజ్యాంగ నిర్మాత,దళిత ఆశాజ్యోతి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు , చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ..అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని, ఆయన స్ఫూర్తితో దళితులంతా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించిన ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు , ఎమ్మెల్యే పులివర్తి నాని .అంబేద్కర్ బాటలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, సామాజిక న్యాయం పాటిస్తోందని, అభివృద్ధి, సంక్షేమాన్ని ఎస్సీ, ఎస్టీలకు అందిస్తోందనీ ఉద్ఘాటించిన ఎంపీ, ఎమ్మెల్యేలు..

## మహిళా సాధికారతే లక్ష్యం

**శ్రీకాళహస్తిలో రోటరీ క్లబ్ మరియు రాస్ ఆధ్వర్యంలో ఆటోల పంపిణీ**




**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 26,మనం న్యూస్:** మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ రోటరీ క్లబ్ మరియు రాస్ సంయుక్త ఆధ్వర్యంలో ఉమెన్ ఎంపవర్మెంట్ కార్యక్రమం నిర్వహించారు.ఆఅఅశీఱ ఱతీఖబజూ సంస్థ అందించిన జూ= నిధుల ద్వారా పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలకు చెందిన నలుగురు మహిళలకు ఆటో రిక్షాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని నిర్వాహకులు సూచించారు.అదేవిధంగా ఉచిత శిక్షణ కార్యక్రమాల కోసం ఐదు కుట్టు మిషన్లను రాస్ సంస్థకు అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా మరిన్ని మహిళలు ఉపాధి అవకాశాలను పొందే అవకాశం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు పసుపులేటి పార్థసారథి, రాస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. నాగరాజు, ఉమెన్ ఎంపవర్మెంట్ ప్రాజెక్ట్ చైర్మన్ =అ ఓ. వేణుగోపాల్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ =అ టి. వెంకట ముని, సభ్యులు ప్రమీల, భార్గవ్ మూర్తి, శ్యామ్, జనార్దన్, చెంగారెడ్డి, నారాయణ, పిల్లారి బత్తినయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ ప్రాజెక్టుకు లోన్ మంజూరు చేసిన యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా ప్రతినిధులు మరియు రాస్ సభ్యులు హాజరయ్యారు.

## కాణిపాకంఆలయంలో భక్తుల రద్దీ



**పూతలపట్టు కాణిపాకం ఏప్రిల్ 26 మనం న్యూస్ :** శ్రీ స్వయంభు వరసిద్ధి కానిపాక ఆలయం నందు ఆదివారం భక్తులు తాకిడి ఎక్కువైంది ఆదివారం సెలవు, వేసవి సెలవులు దినం కావడంతో ఆలయంలో కిక్కిరిసిన భక్తుల రద్దీ, క్యూలైన్లో తాగునీరు, ఫ్యాన్లు, కూలర్లు, ఏర్పాటు చేసిన ఆలయ అధికారులు.

## వరసిద్ధిని దర్శించుకున్న కేంద్ర ప్రచార శాఖ సహాయ మంత్రి ఎల్ మురుగన్



**పూతలపట్టు కానిపాకం ఏప్రిల్ 26 మనం న్యూస్ :** శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామిని కేంద్ర సమాచార ప్రచార శాఖ సహాయ మంత్రి ఎల్ మురుగన్ఆదివారం స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకున్నా, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, కాణిపాకం ఎస్సై నరసింహులు, స్థానిక నాయకులు, తదితరులు ఉన్నారు.

## తెలుగుదేశం పార్టీ కోసం తన జీవిత లక్ష్యంగా పనిచేసిన బత్తల సురేంద్ర నాయుడు

**కాణిపాకం ఆలయ చైర్మన్ మణి నాయుడు**



**పూతలపట్టు ఏప్రిల్ 26 మనం న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కోసం తన జీవితం లక్ష్యంగా పనిచేసిన వ్యక్తి ఐరాల మండలం తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు పోలకల మాజీ ఉప సర్పంచ్ బత్తల సురేందర్ నాయుడు అని కాణిపాకం దేవస్థానం ఆలయ చైర్మన్ మణి నాయుడు కొనియాడారు ఆదివారం పోలకల గ్రామం నందు బత్తల సురేంద్ర నాయుడు జన్మదిన శుభ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయనకే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బత్తల సురేందర్ నాయుడు కె మణి నాయుడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గంగారపు హరిబాబు నాయుడు ముఖ్యమంత్రిగా వెళ్లే ఆయనకు దశావతా సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు సందర్భంగా వారు మాట్లాడుతూ బత్తల సురేందర్ నాయుడు తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేయడం జరిగిందని ఆయన కొనియాడారు. గత 40 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ కోసమే ఆయన శ్రమిస్తూ ప్రజలతో మమేకమై పార్టీని ముందుకు నడిపించడానికి ఆయన శాయశక్తుల కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు పాటూరు గేటు నుంచి పొలకల వరకు అధిక సంఖ్యలో ప్రజలు అభిమానులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ర్యాలీ నిర్వహించి బాణాసంచాలు కాల్ కాల్స్అతనికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఏ ర్యాలీలో కొత్తకోటకు చెందిన బన్నీ యూత్ వందమంది సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని స్కూటర్ ర్యాలీ నిర్వహించి అతనికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## శుభ స్వీకరణ లో పాల్గొన్న ఎంపీ ఎమ్మెల్యేలు





**పూతలపట్టు ఏప్రిల్ 26 మనం న్యూస్ :** విజయం విద్యాసంస్థల అధినేత మాతృమూర్తి అయినా స్వర్గీయ అచ్చమ్మ శుభ స్వీకరణలోఆదివారం రాంనగర్ కాలనీ నందు పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీ మోహన పార్లమెంటు సభ్యులుదగ్గుమల్ల వరప్రసాదరావు పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి చంద్రగిరి ఎమ్మెల్యే నాని కాణిపాకం ఆలయ చైర్మన్ మనీ నాయుడు కానిపాకం దేవస్థానం డైరెక్టర్ నాగరాజు నాయుడు బంగారుపాలెం ఏఎంసీ చైర్మన్ భాస్కర్ నాయుడు పూతలపట్టు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ దొరబాబు చౌదరి టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు యువరాజుల నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులు గుంటూరు మురళి ఐరాల కన్వీనర్ రంగారపు హరిబాబు నాయుడుపలువురు ప్రముఖులుతన నివాసంలో జరిగిన శుభ స్వీకరణలో పాల్గొన్నారు అదేవిధంగా పూతలపట్టు మండలం గొడుగు చింత గ్రామంలో మాజీ ఎస్ఎస్ఎల్ కన్వీనర్ దాము మాతృమూర్తి నారాయణమ్మ శుభ స్వీకరణలో పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళి మోహన్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి కాణిపాకం ఆలయ చైర్మన్ మణి నాయుడు రాష్ట్ర నాయకులు గంగారపు గోపి కాణిపాకం ఆలయ డైరెక్టర్ నాగరాజు నాయుడు పూతలపట్టు తెలుగుదేశం పార్టీ మాజీ కన్వీనర్ చంద్రమౌళి బంగారుపాలెం ఏఎంసి చైర్మన్ భాస్కర్ నాయుడు బూసిపల్లి దాము నాగయ్య ప్రతాప్పలువురు పాల్గొని సంతాపం ప్రకటించారు..

# ప్రభుత్వ లెక్కలు ఒకలా క్రింది స్థాయి వాస్తవం




**: తిరుపతి**లో పెట్రోల్, డీజిల్ కొరతపై సి.ఐ.టి.యు ఆగ్రహం

తిరుపతి, మనం న్యూస్: తిరుపతి నగరంలో ప్రస్తుతం పెట్రోల్, డీజిల్ తీవ్ర కొరత నెలకొని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సి.ఐ.టి.యు నగర ప్రధాన కార్యదర్శి ఎన్. మాధవ్ తెలిపారు. ప్రభుత్వం ప్రకటిస్తున్న లెక్కలు, వాస్తవ పరిస్థితుల మధ్య భారీ వ్యత్యాసం ఉందని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన వివరాల ప్రకారం పెట్రోలియం సంస్థలు సరఫరా పెంచాయని అధికారులు వివరించారు. ముఖ్యంగా శనివారం రోజున 10,345 కిలో లీటర్ల పెట్రోల్, 14,156 కిలో లీటర్ల డీజిల్ డీలర్లకు సరఫరా చేసినట్లు తెలిపారు. అదేవిధంగా సాధారణ రోజుల్లో రోజుకు సగటున 6,330 కిలో లీటర్ల పెట్రోల్, 9,048 కిలో లీటర్ల డీజిల్ అమ్మకాలు జరుగుతాయని, కానీ "ప్యానిక్ కొనుగోళ్లు" కారణంగా డిమాండ్ పెరిగిందని అధికారులు పేర్కొన్నారు. శనివారం రోజున అమ్మకాలు కూడా పెరిగి 8,489 కిలో లీటర్ల పెట్రోల్, 10,556 కిలో లీటర్ల డీజిల్ విక్రయమైనట్లు తెలిపారు.అయితే, ఈ లెక్కలు చెబుతున్న ప్రభుత్వం ఒకవైపు "సరఫరా పెరిగింది" అంటుంటే, మరోవైపు తిరుపతి నగరం మరియు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పెట్రోల్ బంకుల్లో ఎందుకు భారీ క్యూలు కనిపిస్తున్నాయి? ఎందుకు చాలాచోట్ల పూర్తిగా స్టాక్ లేక ప్రజలు తిరుగుతున్నారు? అని ప్రశ్నించారు.ప్రభుత్వం చెబుతున్నట్లుగా సరఫరా (10,345 ఖా పెట్రోల్, 14,156 ఖా డీజిల్) డిమాండ్ కంటే ఎక్కువగా ఉంటే, క్రింది స్థాయిలో కొరత ఎలా వస్తుంది? ఇది స్పష్టంగా సరఫరా వ్యవస్థలో లోపాలు, పంపిణీ లోపాలు, నిల్వ నిర్వహణ వైఫల్యాలను సూచిస్తున్నదని తెలిపారు."ప్యానిక్ బాయింగ్" పేరుతో ప్రజలపై బాధ్యత నెట్టివేయడం సరైంది కాదని, అసలు కారణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయ లోపం మరియు ముందస్తు ప్రణాళికల లోపమేనని ఆయన పేర్కొన్నారు. అవసరమైన స్థాయిలో సరఫరా ఉండి, సమర్థంగా పంపిణీ జరిగితే ఎలాంటి కొరత ఉండదని స్పష్టం చేశారు.ఇక మరింత ముఖ్యంగా, కేంద్ర ప్రభుత్వం అంతర్జాతీయ విధానాల్లో తీసుకుంటున్న నిర్ణయాలు కూడా ఈ పరిస్థితికి పరోక్ష కారణమని విమర్శించారు. ముఖ్యంగా డొనాల్డ్ ట్రంప్ విధానాలకు తలొగ్గుతూ, అమెరికా ఆర్థిక–ఇంధన ఆధిపత్యాన్ని భారతదేశంలో వివిధ రూపాల్లో అనుమతించడం వల్ల దేశీయ ఇంధన భద్రత దెబ్బతింటోందని తెలిపారు. దేశీయ అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా, అంతర్జాతీయ ఒత్తిళ్లకు లోబడే విధానాలు కొనసాగితే ఇలాంటి కొరతలు మళ్లీ మళ్లీ ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కేంద్ర మంత్రులు, రాష్ట్ర ముఖ్యమంత్రి, పౌరసరఫరాల శాఖ మంత్రి కొరత లేదని చెప్పడం ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయడమేనని, ఇది అత్యంత బాధ్యతారాహిత్యమైన వైఖరని సి.ఐ.టి.యు ఖండిస్తోంది. ప్రజలు గంటల తరబడి బంకుల వద్ద వేచి ఉండాల్సిన పరిస్థితి తక్షణమే పరిష్కరించకపోతే ప్రజల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు.

# చంద్రగిరి రైతాంగానికి భరోసా ఇచ్చిన దేవర మనోహర్





**: తిరుపతి**లో పెట్రోల్, డీజిల్ కొరతపై సి.ఐ.టి.యు ఆగ్రహం

తిరుపతి, మనం న్యూస్: తిరుపతి నగరంలో ప్రస్తుతం పెట్రోల్, డీజిల్ తీవ్ర కొరత నెలకొని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సి.ఐ.టి.యు నగర ప్రధాన కార్యదర్శి ఎన్. మాధవ్ తెలిపారు. ప్రభుత్వం ప్రకటిస్తున్న లెక్కలు, వాస్తవ పరిస్థితుల మధ్య భారీ వ్యత్యాసం ఉందని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన వివరాల ప్రకారం పెట్రోలియం సంస్థలు సరఫరా పెంచాయని అధికారులు వివరించారు. ముఖ్యంగా శనివారం రోజున 10,345 కిలో లీటర్ల పెట్రోల్, 14,156 కిలో లీటర్ల డీజిల్ డీలర్లకు సరఫరా చేసినట్లు తెలిపారు. అదేవిధంగా సాధారణ రోజుల్లో రోజుకు సగటున 6,330 కిలో లీటర్ల పెట్రోల్, 9,048 కిలో లీటర్ల డీజిల్ అమ్మకాలు జరుగుతాయని, కానీ "ప్యానిక్ కొనుగోళ్లు" కారణంగా డిమాండ్ పెరిగిందని అధికారులు పేర్కొన్నారు. శనివారం రోజున అమ్మకాలు కూడా పెరిగి 8,489 కిలో లీటర్ల పెట్రోల్, 10,556 కిలో లీటర్ల డీజిల్ విక్రయమైనట్లు తెలిపారు.అయితే, ఈ లెక్కలు చెబుతున్న ప్రభుత్వం ఒకవైపు "సరఫరా పెరిగింది" అంటుంటే, మరోవైపు తిరుపతి నగరం మరియు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పెట్రోల్ బంకుల్లో ఎందుకు భారీ క్యూలు కనిపిస్తున్నాయి? ఎందుకు చాలాచోట్ల పూర్తిగా స్టాక్ లేక ప్రజలు తిరుగుతున్నారు? అని ప్రశ్నించారు.ప్రభుత్వం చెబుతున్నట్లుగా సరఫరా (10,345 ఖా పెట్రోల్, 14,156 ఖా డీజిల్) డిమాండ్ కంటే ఎక్కువగా ఉంటే, క్రింది స్థాయిలో కొరత ఎలా వస్తుంది? ఇది స్పష్టంగా సరఫరా వ్యవస్థలో లోపాలు, పంపిణీ లోపాలు, నిల్వ నిర్వహణ వైఫల్యాలను సూచిస్తున్నదని తెలిపారు."ప్యానిక్ బాయింగ్" పేరుతో ప్రజలపై బాధ్యత నెట్టివేయడం సరైంది కాదని, అసలు కారణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయ లోపం మరియు ముందస్తు ప్రణాళికల లోపమేనని ఆయన పేర్కొన్నారు. అవసరమైన స్థాయిలో సరఫరా ఉండి, సమర్థంగా పంపిణీ జరిగితే ఎలాంటి కొరత ఉండదని స్పష్టం చేశారు.ఇక మరింత ముఖ్యంగా, కేంద్ర ప్రభుత్వం అంతర్జాతీయ విధానాల్లో తీసుకుంటున్న నిర్ణయాలు కూడా ఈ పరిస్థితికి పరోక్ష కారణమని విమర్శించారు. ముఖ్యంగా డొనాల్డ్ ట్రంప్ విధానాలకు తలొగ్గుతూ, అమెరికా ఆర్థిక–ఇంధన ఆధిపత్యాన్ని భారతదేశంలో వివిధ రూపాల్లో అనుమతించడం వల్ల దేశీయ ఇంధన భద్రత దెబ్బతింటోందని తెలిపారు. దేశీయ అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా, అంతర్జాతీయ ఒత్తిళ్లకు లోబడే విధానాలు కొనసాగితే ఇలాంటి కొరతలు మళ్లీ మళ్లీ ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కేంద్ర మంత్రులు, రాష్ట్ర ముఖ్యమంత్రి, పౌరసరఫరాల శాఖ మంత్రి కొరత లేదని చెప్పడం ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయడమేనని, ఇది అత్యంత బాధ్యతారాహిత్యమైన వైఖరని సి.ఐ.టి.యు ఖండిస్తోంది. ప్రజలు గంటల తరబడి బంకుల వద్ద వేచి ఉండాల్సిన పరిస్థితి తక్షణమే పరిష్కరించకపోతే ప్రజల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు.

## టీటీడీ బోర్డు మెంబర్ నకిలీ సిఫార్సు లేఖ

# దర్శనం పేరుతో మోసం నిందితుడు అరెస్ట్



**తిరుమల,ఏప్రిల్ 26,మనం న్యూస్ :** శ్రీవారి బ్రేక్ దర్శనం కల్పిస్తానని చెప్పి మోసం చేస్తున్న చాగంటి నవీన్ కుమార్ అనే వ్యక్తిని అరెస్ట్ చేశారు తిరుమల II టౌన్ పోలీసులు. ఈస్ట్ గోదావరి జిల్లాకు చెందిన అనిత, తన కుటుంబ సభ్యులు 12 మందికి దర్శనం టిక్కెట్లు ఏర్పాటు చేయమని నిందితుడిని సంప్రదించగా, ఒక్కొక్కరికి ₹3,000 చొప్పున మొత్తం ₹36,000 వసూలు చేశాడు. అనంతరం నిందితుడు గూగుల్ ద్వారా టిటిడి బోర్డు మెంబర్ సిఫార్సు లెటర్‌ను డౌన్‌లోడ్ చేసి, నకిలీ లెటర్లు తయారు చేసి వాట్సప్ యాప్ ద్వారా పంపించాడు.బాధితురాలు 24.10.2025న తిరుమలకు వెళ్లి అధికారులకు చూపగా అవి నకిలీవని గుర్తించారు. ఫిర్యాదు మేరకు తిరుమల ×× టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్వో మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందం, నిందితుడిని 25.04.2026న తిరుమలలో అరెస్ట్ చేసింది. విచారణలో ₹36,000 వసూలు చేసి నకిలీ సిఫార్సు లెటర్లు పంపించినట్లు ఒప్పుకున్నాడు. పోలీసులు నిందితుడి వద్ద నుండి ఒక మొబైల్ ఫోన్, ₹36,000 నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని కోర్టులో హాజరు పరచగా 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు.శ్రీవారి దర్శనం, సేవలు కేవలం అధికారిక మార్గాల ద్వారానే పొందాలి. సోషల్ మీడియా లేదా వ్యక్తుల ద్వారా వచ్చే హామీలను నమ్మి డబ్బులు చెల్లించకూడదు. అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు లేదా టీటీడీ అధికారులకు సమాచారం ఇవ్వాలి.జిల్లా ఎస్పీ సందేశం ఇస్తూ "శ్రీవారి భక్తుల విశ్వాసాన్ని దుర్వినియోగం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాము. దర్శనం, వసతి పేరుతో మోసాలకు పాల్పడే వారిపై నిరంతరం నిఘా ఉంచి చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తాము" అని తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు తెలిపారు.

# ఉపవాస దీక్షతోనే వ్యసన విముక్తి సాధ్యం....

**ప్రార్థన నిరంతర ఆయుధం - ఉపవాసం ఆత్మకు బలం...**

**దేశ నాయకుల క్షేమం, వ్యసన విముక్తి కోసం ఘనంగా ముగిసిన ప్రత్యేక ప్రార్థనలు....**

**రేణిగుంటలో రెవరెండ్ చంద్రన్ డేవిడ్ మూడు రోజుల ఉపవాస దీక్షలు....**



**రేణిగుంట మనం ఏప్రిల్ 26 :** తిరుపతి జిల్లా,రేణిగుంట మండలం పుత్తూరు రోడ్డులోని జెరుసెలం అపోస్తులిక్ చర్చి వ్యవస్థాపకులు రెవరెండ్ చంద్రన్ డేవిడ్ నేతృత్వంలో లోక కల్యాణం కోసం చేపట్టిన మూడు రోజుల ఉపవాస దీక్షలు ఆదివారంతో అత్యంత అద్భుతంగా ముగిశాయి. ఏప్రిల్ 24వ తేదీ తెల్లవారుజామున ప్రారంభమైన ఈ దీక్షలలో సంఘానికి చెందిన చిన్న పిల్లలు, యవ్వనస్తులు సహా సుమారు 300 నుండి 500 మంది భక్తులు ఏకమనస్సుతో పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెవరెండ్ చంద్రన్ డేవిడ్ మాట్లాడుతూ, "ప్రార్థన నిరంతర ఆయుధం.. ఉపవాసం ఆత్మకు బలం. లోకంలో శాంతి నెలకొనాలన్నా, వ్యక్తులు దురలవాట్ల నుండి విముక్తి పొందాలన్నా దైవ ప్రార్థన ఒక్కటే మార్గం" అని పేర్కొన్నారు. ప్రతి ఏటా సమాజ హితం కోసం ఈ ఉపవాస దీక్షలు చేపడుతున్నామని, ఇందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నిరంతరం ఆరోగ్యంగా ఉండాలని, ఆయనకు ఆ దేవుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ప్రత్యేకంగా ప్రార్థనలు చేసినట్లు తెలిపారు.ప్రస్తుతం ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాలు ఆగిపోయి శాంతి నెలకొనాలని, దేశాన్ని పరిపాలిస్తున్న నాయకులు, వివిధ ప్రభుత్వ విభాగాల్లో పనిచేస్తున్న అధికారులు క్షేమంగా ఉండి ప్రజలకు సేవ చేయాలని వేడుకున్నట్లు వివరించారు. ముఖ్యంగా అనారోగ్యంతో బాధపడేవారు, మానసిక ప్రశాంతత లేనివారు మరియు రకరకాల వ్యసనాలకు బానిసలైన వారు దైవ ప్రార్థన ద్వారా విముక్తి పొంది సంతోషకరమైన జీవితం గడపాలన్నదే ఈ దీక్షల ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఆదివారం ముగింపు వేడుకలో భాగంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పాస్టర్ల ప్రసంగాలు భక్తులలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపాయి. ఈ కార్యక్రమానికి విచ్చేసిన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి కి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే సూళ్లూరుపేట మాజీ మంత్రి పరసా రత్నం, తిరుపతి మాజీ ఎమ్మెల్యే మోహన్, ఆస్ట్రేలియా గుంటూరు ప్రాంతాల నుండి వచ్చిన దైవ సేవకులు దీపక్, విక్రాంత్ వర్ధన్, దేవకుమార్, జై శేఖర్, తిమోతి, ఏసు పాదం ఈ ప్రార్థనల్లో పాల్గొన్నారు.ప్రభువైన ఏసుక్రీస్తు చూపిన మార్గాన్ని అనుసరిస్తూ ఈ ఉపవాస ప్రాముఖ్యతను ఆయన వివరించారు. బైబిల్ గ్రంథం ప్రకారం ఏసుప్రభువు చేసిన సూచక క్రియల్లో రెండు ముఖ్యమైనవి మనకు మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. మొదటిది, నీటిని ద్రాక్షారసంగా మార్చడం: ఇది కొరత ఉన్న చోట సమృద్ధిని ఇచ్చే దైవ శక్తికి నిదర్శనం. దేశంలో ఏ రంగంలోనూ కొరత లేకుండా ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని దీని అంతరార్థం. రెండవది, ప్రార్థన మరియు ఉపవాసం ద్వారా అపవిత్ర శక్తుల నుండి విడుదల: శిష్యులతో ఏసుప్రభువు మాట్లాడుతూ కొన్ని క్లిష్టమైన సమస్యలు కేవలం ప్రార్థన, ఉపవాసం ద్వారానే సాధ్యమని చెప్పారు. నేడు సమాజంలో ఉన్న వ్యసనాలు, వ్యాధుల నుండి విముక్తి కలగాలంటే ఇటువంటి భక్తి మార్గమే సరైనదని చాటిచెప్పారు. ఈ అద్భుతమైన ప్రసంగాలు, ప్రార్థనల అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న విశ్వాసులకు, భక్తులందరికీ మధ్యాహ్న భోజన సౌకర్యాలు కల్పించారు.





# ఆత్మరక్షణకు కరాటే ప్రాణం...

**60 మంది విద్యార్థులకు బెల్ట్ పరీక్షలు మరియు సర్టిఫికెట్ల ప్రధానం....**

**విద్యార్థులకు కరాటే బెల్ట్ ఎగ్జామ్...**

**రేణిగుంట మనం ఏప్రిల్ 26 :** రేణిగుంట పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలులో ఆదివారం ఏర్పేడు లో కరాటే మాస్టర్ సుబ్రహ్మణ్యం (సుబ్బు) ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న 60 మంది కరాటే విద్యార్థులకు చెన్నైకి చెందిన ఒకినావా కరాటే గోజు–ర్యు షిహాన్, ఆసియా ప్రతినిధి అధ్యక్షుడు, సాంకేతిక సంచాలకుడు, గ్రాండ్ మాస్టర్ హరిబాబు ఆధ్వర్యంలో కరాటే బెల్ట్ ఎగ్జామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రేణిగుంట డిఎస్పి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు బెల్ట్ ఎగ్జామ్ లో చూపిన ప్రదర్శన విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులకు ఎల్లో బెల్ట్, షీల్డ్, సర్టిఫికెట్లను డీఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. ముందుగా అతిథులను కరాటే మాస్టర్ సుబ్రహ్మణ్యం (సుబ్బు) ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు మానసిక శారీరిక దృఢత్వం ఉండాలని అందులో భాగంగా ప్రతి ఒక్కరు కరాటే , యోగ వంటి విద్యలను నేర్చుకోవాలని తెలిపారు. ముఖ్యంగా బాలికల ఆత్మరక్షణ కు కరాటే వంటి విద్యలు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్లు ప్రకాష్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## నేడు 'డయల్ యువర్ ఏపిఎస్పిడిసిఎల్ సిఎండి'

**తిరుపతి, ఏప్రిల్ 26:** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 27వ తేదీన ఉదయం 10:00 గంIIల నుంచి మధ్యాహ్నం 12:30 గంIIల వరకు 'డయల్ యువర్ సిఎండి' కార్యక్రమాన్ని ఏపీఎస్పీడీసీఎల్ నిర్వహించనుంది. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు మొబైల్ నంబరు: 8977716661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చు. ఈ కార్యక్రమం ద్వారా తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురాదలచిన వినియోగదారులు తమ వద్ద విద్యుత్ సర్వీసు నంబరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలి. సర్కిల్ స్థాయిలోనూ డయల్ యువర్ ఎస్ఈ డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి కార్యక్రమంతో పాటు సర్కిల్ స్థాయిలో కూడా ప్రతి సోమవారం ఉదయం 8:30 నుంచి 9:30 గంIIల వరకు 'డయల్ యువర్ ఎస్ఈ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. జిల్లాస్థాయిలో తమ విద్యుత్ సమస్యలను సూపరింటెండింగ్ ఇంజనీర్ దృష్టికి తీసుకువచ్చేందుకు వీలుగా వినియోగదారులు ఈ క్రింద పేర్కొన్న నంబర్లకు కాల్ చేయవచ్చు. తిరుపతి: 8712652679, చిత్తూరు: 7993147979,నెల్లూరు: 08612320427,అన్నమయ్య: 9440817449, కడప: 08562242457,కర్నూలు: 7382614308,నంద్యాల: 7382618976, అనంతపురం: 9154790350,,శ్రీసత్యసాయి: 9963707847..

## వైభవంగా కన్యకా పరమేశ్వరస్వామి దేవాలయంలో వాసవి జయంతి



**శాంతిపురం మండలం ఏప్రిల్ 26 మనం న్యూస్ :** శాంతిపురం మండలం రాళ్ళబూదుగూరు లో కొలువై ఉన్నటువంటి శ్రీ కన్యకా పరమేశ్వర స్వామి దేవాలయంలో వాసవి జయంతి సందర్భంగా విశేషాలంకరణతో పూజాది కార్యక్రమాలు వేడుకగా నిర్వహించారు.ఆర్య వైశ్య కుటుంబీకుల చే వాసవి జయంతి ఉత్సవాలను నిర్వాహింపజేశారు.అమ్మవారిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించి, పూజలు అభిశేఖాలు చేశారు. గ్రామ విధులు ఉత్సవ మూర్తిని ఊరేగింపు చేశారు.అశేషంగా విచ్చేసిన బక్కాదులకు తీర్థ ప్రసాదాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు భక్తాదులు పరిసర గ్రామస్తులు పాల్గొన్నారు..

## ఈతకు వెళ్లి మృత్యువాత పడ్డ యువకుడు



**మదనపల్లె ఏప్రిల్ 26,మనం** న్యూస్.:అన్నమయ్య జిల్లాలో విషాదకర సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. మదనపల్లి మండలం చీకిలబైలుకు ఈతకు వెళ్లిన ఓ యువకుడు మృత్యువాతపడ్డాడు. చీకులపల్లి సమీపంలోని సుబ్బిరెడ్డిబావిలో సహచరులతో కలిసి ఓ యువకుడు ఈత ఆడుతుండగా ప్రమాదవశాత్తు నీటిలో గల్లంతై మృతి చెందాడు. సహచరులు కేకలు పెట్టడంతో, స్థానికులు స్పందించి మృతదేహాన్ని వెలికి తీశారు. ఆసుపత్రికి తరలించాలని ప్రయత్నిస్తూ ఉండగా అతను మృతి చెందాడు. వివరాలు తెలియాల్సి ఉంది.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్న దేవాదాయ శాఖ కార్యదర్శి డాక్టర్ హరి జవహర్ లాల్, ఐఏఎస్



**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 26, మనం న్యూస్:** రాష్ట్ర దేవాదాయ శాఖ సెక్రటరీ డాక్టర్ హరి జవహర్ లాల్, ఐఏఎస్ ఆదివారం కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించు కున్నారు. ఆలయ దక్షిణ గోపురం చేరుకుని వారికి ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టే సాయిప్రసాద్, కార్యనిర్వాహణాధికారి (జూ) బి.కె. వెంకటేశులు సాదరంగా ఆహ్వానం పలికారు.అనంతరం ఆయన స్వామి వారికి నిర్వహించే రాహు–కేతు పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అంతరాలయ దర్శనం చేసుకున్న ఆయనకు, వేద పండితులు ఆశీర్వచనం అందజేయగా, ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్, ఈఈ శ్రీనివాస రాజు, ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, పర్యవేక్షకులు నాగభూషణం, ఏపీఆర్ఓ రవి తదితర ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నరసింహ యాదవ్ ను ఘణంగా సన్మానించిన మునిరాజ



**తిరుపతి ఏఫ్రిల్ 26 మనం న్యూస్:** తిరుపతిలో పార్లమెంటు కమిటీ ప్రమాణ స్వీకారం సందర్భంగా బియంఆర్ ట్రావెల్స్ అధినేత ఏర్పేడు మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మునిరాజ ఆధ్వర్యంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నరసింహయాదవ్ తోపాటు పార్టీలో పదవులు పొందిన నాయకులు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి దివాకరరెడ్డి,ఉపాధ్యక్షుడు చెంచయ్య నాయుడు,పార్లమెంటు ఉపాధ్యక్షురాలు లోకేస్వరి,కార్యదర్శి గాలి కృష్ణవేణి,తిరుపతి పార్లమెంటు టిడిపి కార్యాలయం కార్యదర్శి చెంగయ్య యాదవ్ ప్రమాణ స్వీకారం చేసిన తరువాత వారికి శుభాకాంక్షలు తెలిపి దుశ్శాలవాతో ఘణంగా సన్మానించారు.

## నాదెండ్ల భాస్కర్ రావు చిత్రపటానికి నివాళులు అర్పించిన కోలా ఆనంద్




**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 26,మనం న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్ రావు చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఇటీవల అనారోగ్యంతో ఆయన మరణించిన విషయం తెలిసిందే.జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కోలా ఆనంద్ పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆయన కుమారుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి మరియు జనసేన పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ను కలిసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాదెండ్ల భాస్కర్ రావు ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు.

## వదంతులు నమ్మొద్దు

**అవసరానికి మించి ఇంధనం నింపుకోవద్దు**

**-ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డి**



**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 26,మనం న్యూస్:** ఇంధన కొరతపై సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు వార్తలను చూసి వాహనదారులు ఆందోళన చెందవద్దని శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆదివారం పట్టణంలోని ఊరందూరు ఫ్లైఓవర్ సమీపంలో గల ఇండియన్ పెట్రోల్ బంకును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. శ్రీకాళహస్తి పరిధిలోని 14 బంకుల్లో ప్రస్తుతం 7 బంకుల్లో పెట్రోల్, డీజిల్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వాహనదారులు ఆందోళనతో అవసరానికి మించి (10 లీటర్ల బదులు 30 లీటర్లు) ట్యాంక్ ఫుల్ చేసుకోవడం వల్లే తాత్కాలికంగా కొరత ఏర్పడుతోందన్నారు. బంక్ నిర్వాహకులు ఇప్పటికే నగదు చెల్లించారని, మరో రెండు మూడు రోజుల్లో నిల్వలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తాయని స్పష్టం చేశారు. పెట్రోల్ బంకుల్లో బాటిళు లేదా క్యాన్లలో ఇంధనం నింపకూడదని... నిల్వలు ఉండి కూడా 'నో స్టాక్' బోర్డులు పెడితే సదరు బంకుల లైసెన్సులను రద్దు చేస్తామన్నారు. వాహనదారులు అత్యవసరానికి మించి ఇంధనం కొనుగోలు చేయవద్దన్నారు. ఈ తనిఖీల్లో శ్రీకాళహస్తి తహసీల్దార్ టీవీ సుబ్రహ్మణ్యం, డిప్యూటీ తహసీల్దార్ ప్రేమ్ కుమార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి మీడియా కమిషన్ ఏర్పాటు ఏకైక పరిష్కారం :

**ఏపీడబ్ల్యూజేఎఫ్**





**మదనపల్లి, ఏప్రిల్ 26,మనం న్యూస్ :** భారతదేశంలో నెలకొని ఉన్న జర్నలిస్టుల సమసల పరిష్కరించడానికి మీడియా కమిషన్ ఏర్పాటు ఒక్కటే పరిష్కారమని ఏపీడబ్ల్యూజేఎఫ్ రాయలసీమ జిల్లాల ఇన్చార్జి కె జయరాజ్ తెలిపారు. ఆదివారం మదనపల్లిలోని జిటిఆర్ పాఠశాల నందు అన్నమయ్య జిల్లా ఏపీడబ్ల్యూజేఎఫ్, ఏపీ బీజేఏ (ఎలక్ట్రానిక్ మీడియా) జిల్లా కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఏపీడబ్ల్యూజేఎఫ్ నిర్వహించిన చలో విజయవాడ కార్యక్రమం లో రాష్ట్ర పౌర సంబంధాల సంబంధాల శాఖ మంత్రి పార్థసారథి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల ఇంటి స్థలాలు, పింఛను, వైద్య సౌకర్యాలు, రైల్వేపాసుల పునరుద్ధరణ, జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య వంటి సౌకర్యాలను ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల పై జరుగుతున్న దాడుల నియంత్రణకు ప్రత్యేక చట్టాలను రూపొందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అక్రిడేషన్ల మంజూరులో పారదర్శకంగా వ్యవహరించాలని, దాడుల నివారణ కమిటీని పునరుద్ధరించాలని జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించాలని కోరారు. అదేవిధంగా ఏకగ్రీవంగా ఎన్నికైన అన్నమయ్య జిల్లా కమిటీకి రాష్ట్ర కమిటీ తరఫున అభినందనలు తెలిపారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అన్నమయ్య జిల్లా కార్యవర్గ ఎన్నికలు ఆదివారం మదనపల్లి పట్టణం లోని జి ఆర్ టి పాఠశాల నందు జరిగాయి. జిల్లా అధ్యక్షులుగా జి. రమేష్ బాబు ఏ రమేష్ రాయల్ (టీవీ5), ప్రధాన కార్యదర్శిగా పి.ఏ హిదాయాతుల్ల (రాజ్ న్యూస్) గౌరవ అధ్యక్షులుగా బి. మురళీమోహన్ (ఆంధ్రజ్యోతి) కోశాధికారిగా ఎస్ లోకేష్( ప్రజాశక్తి) తో పాటు 9 మంది ఉపాధ్యక్షులు, మరో 9 మంది సహాయ కార్యదర్శులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు కే.మంజునాథ్ ఎన్.మోహన్ లు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ (ఎలక్ట్రానిక్ మీడియా) జిల్లా అధ్యక్షులుగా వి.రెడ్డి ప్రసాద్ (ఎన్ టీవి ) సి. రమేష్ బాబు ( హెచ్ఎంటీవీ) యు. శ్రీనివాసులు (హెచ్ఎంటీవీ) తో పాటు ఉపాధ్యక్షులుగా ఉపాధ్యక్షులుగా, సహాయ కార్యదర్శులు మరో తొమ్మిది మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈ ఎన్నికలలో జిల్లావ్యాప్తంగా 249 మంది ఏపీడబ్ల్యూజేఎఫ్ సభ్యులు హాజరయ్యారు.

# రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ, తారకరామ నగర్‌లో, పోలీసుల భారీ కార్డెన్ సెర్చ్

**సుమారుగా 250 మంది సిబ్బందితో మెరుపు తనిఖీలు....**

**169 బైకులు, 20 ఆటోలు సీజ్....**







**రేణిగుంట మనం ఏప్రిల్ 26.:** రేణిగుంట పరిధిలోని తారకరామ నగర్‌లో నేరాల నియంత్రణలో భాగంగా పోలీసులు భారీ స్థాయిలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు డీఎస్పీ శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఈగల్ టీం, డాగ్ స్క్వాడ్, రెవెన్యూ సిబ్బందితో కలిసి దాదాపు 250 మంది పోలీసులతో గ్రామంలోని ఇంటింటా ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో అనుమానాస్పద వ్యక్తులను విచారించి వారి వివరాలను నమోదు.రికార్డులు లేని 169 ద్విచక్ర వాహనాలు, 20 ఆటోలను పోలీసులు సీజ్.పాత నేరస్తులు, అనుమానితుల కదలికలపై పోలీసుల ప్రత్యేక నిఘా.ఆపరేషన్‌లో జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు తనిఖీలలో ప్రత్యక్షంగా పర్యవేక్షించడం ప్రాధాన్యత సంతరించుకుంది.ఈ సందర్భంగా ఎస్పీ సుబ్బరాయుడు మాట్లాడుతూ తారకరామ నగర్‌లో దాదాపు 20 వేల గృహ సముదాయం ఉండగా, వేలాది మంది నివసిస్తున్నారని తెలిపారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నామని, దీనిని ప్రజలు సానుకూలంగా స్వీకరించాలని సూచించారు.సమాజంలో కొంతమంది చేసే తప్పుల వల్ల మొత్తం ప్రాంతానికి చెడ్డపేరు వస్తుందని, అలాంటి వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా ప్రాంతానికి మంచి పేరు తీసుకురావడం పోలీసుల లక్ష్యమన్నారు. గతంలో ఈ ప్రాంతంలో నేరాలు ఎక్కువగా జరిగేవని, అందుకే అవుట్‌పోస్ట్ ఏర్పాటు చేసినట్లు గుర్తుచేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చి అద్దెకు ఉంటూ నేరాలకు పాల్పడిన వ్యక్తుల వల్ల చెడ్డపేరు వచ్చిందని, ప్రస్తుతం ప్రజల సహకారంతో పరిస్థితి మెరుగుపడిందని తెలిపారు. అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు, అద్దెకు వచ్చే కొత్త వ్యక్తుల వివరాలను తప్పనిసరిగా ధృవీకరించాలని సూచించారు. ఎవరైనా నేరాలకు పాల్పడే ఉద్దేశంతో ఇక్కడికి వచ్చినా, పాత నేర చరిత్ర ఉన్న వారైనా వెంటనే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల సహకారంతోనే నేరాలను పూర్తిగా నియంత్రించగలమని, భద్రత కోసం ఇలాంటి కార్డెన్ సెర్చ్‌లు నిరంతరం కొనసాగుతాయని ఎస్పీ స్పష్టం చేశారు.ఈ భారీ ఆపరేషన్‌లో పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రేణిగుంట పట్టణంలో ఇంధన కొరత అనేది కేవలం అపోహ మాత్రమే..

**నిశ్చింతగా ఉండండి... రేణిగుంట తహసిల్దార్ శ్యామ్ ప్రసాద్....**



**రేణిగుంట, మనం ఏప్రిల్ 26:** తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు రేణిగుంట మండలంలోని పెట్రోల్ బంకుల్లో తహసిల్దార్ శ్యామ్ ప్రసాద్ ఆదివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా ఉన్న 12 పెట్రోల్ బంకులను క్షుణ్ణంగా పరిశీలించి, నిల్వలు మరియు సరఫరా స్థితిగతులను సమీక్షించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇంధన నిల్వలపై ప్రజల్లో ఉన్న ఆందోళనలను నివృత్తి చేసేందుకు ఈ తనిఖీలు చేపట్టారు.మండలంలోని మొత్తం 12 బంకుల్లో తగినంత పెట్రోల్ మరియు డీజిల్ నిల్వలు ఉన్నాయని, సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని అధికారులు నిర్ధారించారు.స్టాక్ రిజిస్టర్లతో పాటు ఇంధన నాణ్యతను మరియు కొలతలను తహసిల్దార్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ.. “మండలంలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందంటూ వస్తున్న వార్తల్లో వాస్తవం లేదు. ఇవన్నీ కేవలం అపోహలు మాత్రమే. వాహనదారులు ఇలాంటి వదంతులను నమ్మి ఆందోళన చెందవద్దు“ అని సూచించారు. బంకుల వద్ద అనవసరంగా క్యూలు కట్టాల్సిన అవసరం లేదని, అన్ని బంకుల్లోనూ నిరంతరాయంగా ఇంధనం అందుబాటులో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఒకవేళ ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించినా లేదా నిబంధనలు అతిక్రమించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నంజంపేటలో పూర్వపు విద్యార్థుల సమ్మేళనం

**సోమల ఏప్రిల్ 26 మనం న్యూస్**



**సోమల** మండలంలోని నంజంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. 2004-2005 మధ్యలో నంజంపేట ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్నేహితులందరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడిపారు. అనంతరం తమ కుటుంబాల సంక్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన అప్పటి ఉపాధ్యాయులు రంగారెడ్డి గోవింద్ రెడ్డి ప్రభాకర్ రమణబాబు సోము సుబ్రహ్మణ్యం భువనేశ్వరి సమా కోదండపాణి లక్ష్మీనారాయణ శివకుమారి శంకర్ రెడ్డి భాస్కర్లను శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## శక్తిస్వరూపిణి అమ్మకు పూజలు



**సోమల ఏప్రిల్ 26 మనం న్యూస్** : సోమల మండలం చిన్న సోమల వద్ద కనుమలో వెలసిన శక్తి స్వరూపిణిగా పిలవబడే బోయకొండ గంగమ్మ ఆలయంలో ఆదివారం పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అర్చక దంపతులు కిరణ్ శ్యామల లు అమ్మవారికి అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడే ఉన్న వేప చెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. మహా మంగళహార సమర్పించారు. పూజలకు హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి చిన్న సోమల మరియు ముండ్రి వారి పల్లి నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

## రేణిగుంట పట్టణంలో ప్రజాసేవ చేసే సాటిలేని మహనీయుడు...

**మాజీ సర్పంచ్ నగేషం కి పుట్టినరోజుశుభాకాంక్షలు.**





**రేణిగుంట మనం ఏప్రిల్ 26:** తిరుపతి జిల్లా రేణిగుంట మేజర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ నగేషం జన్మదినాన్ని పురస్కరించుకుని ఎం.ఏ. జబ్బార్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ షేక్ ఫరీద్ బాబా ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఫరీద్ బాబా మాట్లాడుతూ.. “రేణిగుంట పంచాయతీ చరిత్రలో నగేషం వంటి నిస్వార్థపరుడైన నాయకుడు ఉండటం మనందరి అదృష్టం. పదవీ వ్యామోహం కోసం కాకుండా, కేవలం ప్రజా సేవయే పరమావధిగా జీవిస్తున్న అరుదైన వ్యక్తి ఆయన. వృత్తిరీత్యా ఆర్.పి.ఎఫ్ విభాగంలో ఉత్తమ ఏఎస్ఐగా సేవలందించి రిటైర్ అయిన తర్వాత కూడా, విశ్రాంతిని వదులుకుని జనసేవకై నడుం బిగించిన గొప్ప మహనీయుడు. సర్పంచిగా ఆయన హయాంలో రేణిగుంట రూపురేఖలు మార్చడమే కాకుండా, సామాన్యుడికి సైతం అందుబాటులో ఉంటూ ‘ప్రజల మనిషి‘గా నీరాజనాలు అందుకున్నారు. మురుగునీటి సమస్యల నుండి సీసీ రోడ్ల నిర్మాణం వరకు, ప్రజలు ఏ చిన్న కష్టం అని వచ్చినా తక్షణమే స్పందించే గుణం ఆయనది. కార్యాలయంలో అధికారుల మన్ననలు పొందుతూనే, బయట నిరుపేదల ఆకలి తీర్చడానికి అనేక అన్నదాన కార్యక్రమాలు చేపట్టిన మానవతావాది. నిరాడంబరతకు, శాంతికి నిలువెత్తు రూపమైన నగేషం గారికి సాటి ఎవరూ లేరని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండి, ఇలాంటి పుట్టినరోజు వేడుకలు తన కుటుంబ సభ్యులు మరియు అభిమానుల మధ్య మరెన్నో జరుపుకోవాలని, సమాజానికి ఆయన సేవలు ఇంకా అందాలని ఆ దేవదేవుడిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను“ అని డాక్టర్ ఫరీద్ బాబా కొనియాడారు.

## స్థానిక ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు నాగరాజు రెడ్డి. పదవి విరమణ.



**చౌడేపల్లి ఏప్రిల్ 26 మనం న్యూస్ :** ఉపాధ్యాయ వృత్తికి తలమానికం నాగరాజు రెడ్డి అని పలువురు కొనియాడారు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న నాగరాజు రెడ్డి ఆదివారం పదవీ విరమణ చెందారు దీంతో ఆయనకు ఘన వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పలువురు ప్రసంగిస్తూ ఉపాధ్యాయ వృత్తికి పదవీ విరమణ లేదని నిరంతర విద్యార్థి అని అన్నారు అనేక సంస్కరణలు తెచ్చారన్నారు ఇటు ఉపాధ్యాయులు అటు విద్యార్థులతో ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా సంయమనం పాటించి అందరి శ్రేయస్సును కోరిన వ్యక్తిగా నాగరాజు రెడ్డి నిలిచిపోతాడు అన్నారు ఆయన విశ్రాంత జీవితం సజావుగా జరగాలని ఆరోగ్యవంతమైన జీవితాన్ని అనుభవించాలని పలువురు కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు స్థానికులు పాల్గొన్నారు

## తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేయండి

**- శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీ వి నాయుడు**



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 26,మనం న్యూస్:** తిరుపతి జిల్లా,తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం ఆదివారం తిరుపతిలో జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీ వి నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి పార్లమెంటు పరిధిలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. సందర్భంగా తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు, సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి నాయకుడు గాంధీనాయుడు మృతి బాధాకరం-గాలి మురళి నాయుడు



**తొట్టంబేడు, ఏప్రిల్ 26,మనం న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టంబేడు మండలం శివనాథపాలెం గ్రామానికి చెందిన గాంధీనాయుడు రాత్రి నిద్రపోతూ తెల్ల వారుజామున ఆయన కుమార్తె నిద్రలేపితే లేవలేదు చుట్టుపక్కల వారు వచ్చి చూసి అప్పటికే ప్రాణాలు కోల్పోయాడని తెలిపారు.ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గాలి మురళినాయుడు గాంధీనాయుడు భౌతికాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన కుమారుడు ధన శేఖర్ మనోధైర్యంతో ముందుకు సాగాలని ఓదార్చారు.శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి,గాలి చలపతినాయుడు చరవాణి ద్వారా ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యాన్ని నింపి,తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

## రామాలయం నిర్మాణానికి ఎమ్మెల్యే షాజహాన్ భాషా చేతుల మీదుగా భూమి పూజ



**మదనపల్లి, ఏప్రిల్ 26,మనం న్యూస్ :** మదనపల్లి గ్రామీణ మండలం బసినికొండ పంచాయతీ రామాచార్లపల్లి హరిజనవాడ లో టీటీడీ సాకారంతో నిర్మిస్తున్న రామాలయ భూమి పూజ ను ఎమ్మెల్యే షాజహాన్ భాషా చేతులు మీదుగా చేపట్టారు..కూటమి పార్టీల నేతల ఆహ్వానం మేరకు భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కి స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు.కోలాటలు , పిల్లలకు గ్రోవి , సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు బాణా సంచా పేలుస్తూ పూల వర్షంతో ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు... భూమి పూజ అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ గ్రామస్తుల సహకారంతో దళితవాడలో రామాలయ నిర్మాణం కోసం టిటిడి వారు రూ.31 లక్షల రూపాయలు నిధులను విడుదల చేశారని, స్థానిక జనసేన నాయకులు యుగంధర్ మ్యూచువల్ ఫండ్ కలెక్ట్ చేసి హరిజనవాడలో రామాలయాన్ని నిర్మించేందుకు నేడు భూమి పూజ నిర్వహిస్తున్నారని ఆనంద వ్యక్తం చేశారు... కుల మతాలకతీతంగా భక్తిశ్రద్ధలతో పూజల నిర్వహించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సీతక్క యుగంధర్, ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నవీన్ చౌదరి, టిడిపి నాయకులు కత్తి లక్ష్మన్న, బాలు స్వామి, సీతక్క ప్రతాప్, ప్రసాద్, కార్తీక్, కొండప్ప, పెద్ద ఎత్తున భక్తాదులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి 333వ ఆరాధన ఉత్సవంలో పాల్గొన్న డాక్టర్ గుమ్మిడిపూడి దశరధాచారి



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 26, మనం న్యూస్:** పట్టణంలోని పిచ్చాటూరు రోడ్డులో ఉన్న వీరబ్రహ్మంగారి దేవస్థానంలో 333వ ఆరాధన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ గుమ్మిడిపూడి దశరధాచారి (తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్) హాజరయ్యారు.ఈ సందర్భంగా పట్టణంలోని విశ్వబ్రాహ్మణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చంద్రచారి, గుణశేఖరాచారి, రమణాచారి, నాగేంద్రచారి, ఆనందాచారి, చంద్రరమణ తదితరులు, మహిళలు కూడా ఉత్సవాలలో పాల్గొన్నారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి దశరధాచారి మాట్లాడుతూ, పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి భూత, భవిష్యత్, వర్తమాన కాలాలను విశదీకరించిన మహోన్నత వ్యక్తి అని పేర్కొన్నారు. “జరిగేది, జరగబోయేది, జరుగుతున్నది” అనే మూడు అంశాలను ప్రపంచానికి తెలియజేసిన గొప్ప ఋషి అని అన్నారు.అదేవిధంగా, బ్రహ్మంగారి మఠం పునరుద్ధరణకు ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ చర్యలు తీసుకోవడం ఆనందదాయకమని తెలిపారు. కడపలోని విమానాశ్రయానికి బ్రహ్మంగారి పేరును పెట్టాలని తమ వంతుగా విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు.అలాగే, అనంతపురంలో జరిగిన సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ దృష్టికి విశ్వబ్రాహ్మణులకు ఆలయాల పాలక మండళ్లలో ప్రాధాన్యత ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. దీనిపై వారు సానుకూలంగా స్పందించి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.ఇక విశ్వబ్రాహ్మణులకు బ్యాంకుల్లో అప్రైజర్ ఉద్యోగాల్లో అవకాశాలు కల్పించాలని, “ఆదరణ-3” పథకం కింద అంది

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**మనం న్యూస్ సదుం ఏప్రిల్ 26 అన్నమయ్య జిల్లా పుంగనూరు నియోజకవర్గం :** సదుం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 1985-86 సంవత్సరం 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పట్లో వారికి చదువు చెప్పిన ఉపాధ్యాయులు చిన్న మునిస్వామి, ఆంజనేయ శర్మ, రామచంద్రారెడ్డి లకు ఘనంగా సన్మానం చేశారు. అనంతరం విద్యార్థులకు ఒకరికొకరు మేమెంటోళను అందజేసి సన్మానాలు జరుపుకున్నారు. ఎవరెవరు ఎక్కడ ఎక్కడ ఉన్నారు? ఏ ఏ పనులు చేస్తున్నారు తదితరాలతో పాటు పాఠశాలలో చదువుకున్న జ్ఞాపకాలను చెప్పుకొని మురిసిపోయారు. తాము చదివినప్పుడు చదువు చెప్పిన ఉపాధ్యాయుడు చిన్న మునుస్వామి చేత అప్పట్లో మాదిరి బెత్తం చేతికిచ్చి కొట్టమని సరదా తీర్చుకున్నారు. అప్పటి వయసులో మాదిరిగా ఇప్పుడు డాన్సుల వేసి పాటలు పాడి సరదా గా గడిపారు.అదేవిధంగా పాఠశాలలో స్టేజ్ ముందర రేకుల షెడ్డు వేయడానికి 50 వేల రూపాయలను అందజేశారు ఈ సందర్భంగా మరణించిన తోటి విద్యార్థులను, అప్పట్లో చదువు చెప్పిన ఉపాధ్యాయులను గుర్తు చేసుకొని వారి ఆత్మ శాంతి కు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం పూర్వ విద్యార్థులంతా పాఠశాలను తిరిగి చూసి పాత జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమం రేవతి ,వెంకటరమణ,మధు తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం,నాగరాజ, లలిత, చౌడేశ్వరి,రామకొండ రెడ్డి,రమేష్ రెడ్డి, శివారెడ్డి, ఇర్షాద్, బాలకృష్ణ ,సుభద్ర, అమర్నాథ్,తదితరులు పాల్గొన్నారు.